సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా

బుధవారం : 24 ఏప్రిల్ 2024



సోషల్ మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీఎం జగన్

పెత్తందారులపై జరిగే ఈ యుద్ధంలో మేమంతా సిద్ధం



ఒకే ఒక్కడు..
ప్రజా సంక్షేమం కోసం..
సువర్ణ పాలన మళ్లీ కొనసాగించడం కోసం..
ప్రజా వంచకుల కుట్రలను తిప్పి కొట్టడం కోసం..
దుష్ట చతుష్టయ దుర్మార్గాల నుంచి
రాష్ట్రాన్ని రక్షించడం కోసం..
నవరత్నాలతో సురక్షిత పాలన
అందించడం కోసం..
విశాఖ విశ్వ వైభవ కీర్తి ప్రతిష్టను
ఇనుమడింపజేయడం కోసం
సమరశంఖం పూరించాడు
ఒకే ఒక్కడు ఒకవైపు అనుకొని
తోడేళ్లన్నీ ఒక్కటయ్యాయి..
కానీ.. ఆ ఒక్కడికి కోట్ల అడుగులు తోడై జన
ప్రభంజనమైంది. బస్సుయాత్రకు మేమంతా
సిద్ధం అంటూ ముందుకు నడిచారు.
నియోజకవర్గాలు **మారినా నిలువెత్తు**
అభిమానంలో **మాత్రం ఎలాంటి మార్పు లేదు.**
ఎటు చూసినా **జనజాతర కనిపించింది.**




మా నమ్మకం నువ్వే జగన్


జగనన్న .. మా మద్దతు నీకేనన్నా..


ఉరిమే ఉత్సాహం.. జగనే మా నినాదం

భీమిలిలో జన జాతర


ఆనందపురం: అభివాదం చేస్తున్న సీఎం జగన్

- మధురవాడ నుంచి తగరపువలస వరకూ సీఎం జగన్ ప్రభంజన యాత్ర
- జాతీయ రహదారికి ఇరువైపులా జయజయధ్వానాలు
- పూలు, హారతులతో స్వాగతం పలికిన మహిళలు
- మళ్లీ మీరే సీఎం కావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు
- విశాఖ జిల్లాలో అట్టహాసంగా ముగిసిన మేమంతా సిద్ధం బస్సు యాత్ర

సాక్షి, విశాఖపట్నం : భీమిలి నియోజకవర్గంలో మంగళవారం సాగిన **ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్** రెడ్డి మేమంతా సిద్ధం **బస్సుయాత్రకు ప్రజలు బ్రహ్మ**రథం పట్టారు. రాత్రి **బస చేసిన ఎండాడలోని ఎం**వీవీ సిటీ నుంచి **ఉదయం 10 గంటలకు సీఎం** వైఎస్ జగన్ బస్సు **యాత్ర ప్రారంభమైంది. మన**సున్న జననేతను **చూసేందుకు బస చేసిన ప్రాంతా**నికి అభిమానులు, ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. కారుషెడ్ మీదుగా మధుర


సీఎం జగన్‌ను చూసిన ఆనందంలో...

వాడ, కొమ్మాది, మారికవలస, పరదేశిపాలెం, బోయపాలెం, ఆనందపురం, తగరపువలస మీదుగా బస్సుయాత్ర సాగింది. ఈ నెల 19న ఉమ్మడి విశాఖ జిల్లాలో ప్రవేశించిన సీఎం వైఎస్ జగన్ బస్సు


పీఎంపాలెం: దారిపొడవునా జేజేలు

యాత్ర దిగ్విజయంగా విశాఖలో ముగిసింది.

అడుగడుగునా అదే ఆదరణ

మంగళవారం ఉదయం యాత్ర ఆరంభం నుంచి ప్రతి చోటా జనం నీరాజనాలు పలికారు. మండుటెండను లెక్కచేయకుండా చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ జై జగన్ అంటూ నినాదాలు చేస్తూ యాత్రలో ఉత్సాహంగా పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ విశాఖ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీ లక్ష్మి, పార్టీ ఉత్తరాంధ్ర రీజినల్ కోఆర్డినేటర్, ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, భీమిలి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు బస్సులో కూర్చున్నారు. మధురవాడ క్రికెట్ స్టేడియం వద్దకు వచ్చేసరికి వేలాది మంది మహిళలు బస్సు యాత్రలో ఉన్న జగన్‌మోహన్


కారణజన్మ నీవి జగనన్నా.. ప్లకార్డుల ప్రదర్శన

రెడ్డికి హారతులు పట్టారు. మధురవాడ, కొమ్మాది, **మారికవలస జంక్షన్లలో వేలాది మ**ంది సీఎం జగన్‌ను **చూసేందుకు రోడ్లకు ఇరువైపు**లా బారులు **తీరారు. మారికవలస దగ్గర అభి**మానులు జగన్‌పై **పూలవర్షం కురిపించారు. దారిపొ**డవునా జై జగనన్న నినాదాలతో యాత్ర వెంబడి సాగారు. పరదేశిపాలెం, బోయపాలెం వద్దకు మహిళలు తమ సంక్షేమ ప్రదాతను చూసేందుకు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఆనందపురం దగ్గర హైవే అండర్ పాసేజ్ వేలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులతో కిక్కిరిసి పోయింది. బస్సు పైకెక్కి ప్రజలకు సీఎం జగన్ అభివాదం చేశారు.

సోషల్ మీడియాతో ముఖాముఖి

ఆనందపురంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఒక్క అభిమానికీ ఆత్మీయ అభివాదం చేసిన తర్వాత.. అక్కడి నుంచి బయల్దేరి పెద్దపల్లిలోని చెన్నా కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి బొత్స సత్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా కుటుంబానికి సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. అక్కడి నుంచి మధ్యాహ్నం ఒంటి గంటకు బయల్దేరారు. సీఎం వైఎస్ జగన్‌ను చూడటానికి దారిపొడవునా అభిమానులు వేచి చూశారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తున్నందుకు థ్యాంక్యూ సీఎం సార్ అంటూ పలుచోట్ల ప్లకార్డులతో స్వాగతం పలికారు. పలు ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలు, కార్లు, ఆటోలతో ర్యాలీగా వచ్చి బస్సు యాత్రలో పాల్గొన్నారు. అనంతరం తగరపువలస, మహారాజుపేట మీదుగా రాజాపులోవ వద్ద విజయనగరం జిల్లాలోకి సీఎం సిద్ధం బస్సుయాత్ర ప్రవేశించింది. బస్సుయాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. బస చేసిన ప్రాంతంలో సీఎం జగన్‌ను మంత్రి గుడివాడ అమర్‌నాథ్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఎంపీ, తూర్పు అభ్యర్థి ఎంవీవీ సత్యనారాయణ ముఖ్యనాయకులు కలిశారు.

ముగిసిన ఏకలవ్య విద్యార్థుల శిక్షణ


ధ్రువపత్రాలతో శిక్షణ పొందిన విద్యార్థులు


నమూనాలను పరిశీలిస్తున్న ఎంఈవో తాతబ్బాయి

వై.రామవరం: మండలంలోని పి.యర్రగొండ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు రోబోట్రిక్, డ్రోన్ల తయారీపై వారం రోజులుగా ఇస్తున్న శిక్షణ మంగళవారంతో ముగిసింది. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన రోబోటిక్స్, డ్రోన్, ఆటోమెటిక్ వీల్‌చైర్లు, సెన్సార్ బేస్‌డ్ ట్రాలీ, ఆటోమెటిక్ వీల్‌చైర్ నమూనాలను ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో తాతబ్బాయిదొర నమూనాలను పరిశీలించారు. బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

అరకు పార్లమెంట్‌కు రెండు నామినేషన్లు

సాక్షి,పాడేరు: అరకు పార్లమెంట్ స్థానానికి మంగళవారం రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అభ్యర్థిగా జల్లి రాంబాబు, జైభారత్ నేషనల్ పార్టీ అభ్యర్థిగా బడ్నాయిన చంటిబాబు నామినేషన్ పత్రాలను పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో అరకు పార్లమెంట్ ఆర్వో నిషాంత్‌కుమార్‌కు అందజేశారు. దీంతో ఇప్పటివరకు మొత్తం 12 నామినేషన్లు దాఖలు అయ్యాయి.

పాడేరు అసెంబ్లీకి..

పాడేరు అసెంబ్లీ స్థానానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు మరో సెట్ నామినేషన్‌ను ఆర్వో భావన వశిష్టకు అందజేశారు. దీంతో ఇప్పటివరకు మొత్తం ఎనిమిది నామినేషన్లు దాఖలయ్యాయి.

రంపచోడవరం అసెంబ్లీకి రెండు..

రంపచోడవరం: రంపచోడవరం అసెంబ్లీకి ఐదో రోజు రెండు నామినేషన్లు అందినట్టు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎస్. ప్రశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం వై.రామవరం మండలం గుర్తేడు పంచాయతీ అల్లూరి గడ్డ గ్రామానికి చెందిన


రంపచోడవరంలో నామినేషన్ వేస్తున్న స్వతంత్ర అభ్యర్థి కాకూరు కన్నపురెడ్డి

కాకూరు కన్నపురెడ్డి, ఎటపాక మండలం చెన్నంపేటకు చెందిన కుంజ శ్రీను ఒకొక్కటి చొప్పున నామినేషన్ సమర్పించారని ఆయన తెలిపారు.

అరకు అసెంబ్లీకి ఆరు..

పాడేరు : అరకు అసెంబ్లీకి సంబంధించి మంగళవారం ఆరు నామినేషన్లు దాఖలయ్యాయని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో అభిషేక్ తెలిపారు. జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి బురిడి ఉపేంద్ర, స్వతంత్ర అభ్యర్థులు చెండా ఏలియా, వంతాల రామన్న, నరాజి మధుబాబు, మర్రి ఉషారాణి, టీడీపీ రెబల్ అభ్యర్థిగా సివేరి అబ్రహం రెండో సెట్ నామినేషన్ అందజేశారు.

విద్యుత్ కంచెకు పాడి గేదె బలి



- వన్యప్రాణుల కోసం ఏర్పాటు
- బాధ్యులపై చర్యలు తీసుకుంటాం: ట్రాన్స్‌కో ఏఈ చిన్నబాబు

రాజవొమ్మంగి: వన్యప్రాణులను వేటాడేందుకు ఏర్పాటుచేసిన విద్యుత్ కంచెకు పాడి గేదె బలయ్యింది. మండల కేంద్రమైన రాజవొమ్మంగికి సమీపంలోని సూరంపాలెం టేకు వనాల్లో గుర్తు తెలియని వ్యక్తులు వన్యప్రాణులను వేటాడేందుకు గుర్తు తెలియని వ్యక్తులు విద్యుత్ వైర్లు అమర్చారు. మేతకోసం వెళ్లిన రైతు సిగిరెడ్ల కళ్యాణానికి చెందిన చూలు గేదె మంగళవారం వాటిలో చిక్కుకుని మృతి చెందింది. ఆ సందర్భంగా అతను మాట్లాడుతూ చనిపోయిన గేదె విలువ రూ.లక్ష ఉంటుందని తెలిపారు. అధికారులు ఆదుకోవాలని ఆయన కోరారు. విద్యుత్ కంచె ఫొటోలను అటవీశాఖ, విద్యుత్‌శాఖ అధికారులకు అందజేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ట్రాన్స్‌కో ఏఈ చిన్నబాబు మాట్లాడుతూ విద్యుత్ కంచె ఎవరు ఏర్పాటుచేశారనే దానిపై విచారణ చేస్తున్నామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. వైర్లు తదితర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

గురుకుల కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

రంపచోడవరం : ప్రస్తుత విద్యాసంవత్సరంలో రంపచోడవరం, చింతూరు ఐటీడీఎల పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల జూనియర్ కళాశాలల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు రంపచోడవరం పీవో సూరజ్‌గనోరే ప్రకటనలో తెలిపారు. రంపచోడవరం, కూనవరం, మారేడుమిల్లి, అడ్డతీగల, రాజవొమ్మంగి చింతూరు కళాశాలల్లో ఇంటర్‌కు సంబంధించి వివిధ గ్రూప్‌ల్లో మొత్తం 1030 సీట్లు భర్తీ చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. వచ్చే నెల 15వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన పేర్కొన్నారు.

క్లుప్తంగా

ముగ్గురిపై అడవి పంది దాడి

- ఒకరికి తీవ్రంగా, ఇద్దరికి స్వల్పంగా గాయాలు



అడవి పంది దాడిలో గాయపడిన గిరిజనుడు

అనంతగిరి: మండలంలోని కొత్తూరు పంచాయతీ శివలింగపురం సమీపంలో మేకల కాపు కాస్తున్న గిరిజనుడు దుడ్డు వెంకటరావు(54పై ఆకస్మాత్తుగా అడవిపంది దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అక్కడి నుంచి తీగలమాడ అటవీశాఖ టేక్ ప్లాంటేషన్ వైపు వెళ్లిన అడవి పంది ప్రొటెక్షన్ వాచర్లుగా విధులు నిర్వహిస్తున్న అంటిపర్తి దేముడు, వీ.సురేష్‌పై దాడి చేసింది. దీంతో వారిద్దరికి స్వల్పగాయాలయ్యాయి. వైద్యసేవల నిమిత్తం ముగ్గురిని ఎస్.కోట ఆస్పత్రికి తరలించారు. మరింత మెరుగైన వైద్యం నిమిత్తం వెంకటరావును విజయనగరం ఘోషాస్పత్రికి తరలించారు.

అప్పుల బాధతో వ్యక్తి మృతి



కొత్తూరు రమణబాబు (ఫైల్)

అనకాపల్లి : అప్పుల బాధ తట్టుకోలేక మనస్థాపం చెంది స్థానిక కుమ్మరి వీధికి చెందిన కొత్తూరు రమణబాబు (32) ఇంటి సమీపంలో సెల్ఫీ వీడియో తీసుకుని మంగళవారం తెల్లవారుజామున ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు పట్టణ దిశ పోలీస్‌స్టేషన సమీపంలో సెల్‌ఫోన్ దుకాణంలో పనిచేస్తున్నాడు. రోజు మాదిరిగానే సోమవారం రాత్రి దుకాణం నుంచి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్నాడు, తెల్లవారుజాము 3గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వచ్చి మహానందీశ్వరుడు ఆలయ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న గృహ పిల్లర్‌కు ఉరి వేసుకున్నాడు. అంతకు ముందు మృతుడు సెల్ఫీ తీసుకుని భార్యకు, స్నేహితులకు పంపించాడు. మృతుడికి భార్య గంగాభవాని, పాప, బాబు ఉన్నారు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ జి.శంకర్‌రావు, ఎస్‌ఐ సత్యనారాయణ, క్లూస్ టీం బృందం సంఘటన స్థలానికి చేరుకుని మృతుని వివరాలను సేకరించి, పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు. రమణబాబు భార్య గంగా భవానీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ విభాగాల కమిటీలు ఇవే

- ప్రకటించిన పార్టీ కేంద్ర కార్యాలయం
- పార్టీ శ్రేణుల్లో జోష్

సాక్షి,పాడేరు: ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ జిల్లాస్థాయిలో పలు విభాగాల నూతన కమిటీలను పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ప్రకటించింది

బీసీ కమిటీ..

బీసీ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా అధికారి సత్యనారాయణ (రంపచోడవరం), ఉపాధ్యక్షులుగా కాడెలి శివశంకర విశ్వేశ్వర సుబ్రహ్మణ్యం(అరకు), పిల్ల నాగ వెంకట సత్యనారాయణ(పాడేరు), ప్రధాన కార్యదర్శులుగా గాడి సత్యనారాయణ, గొలుసు సురేష్, పట్నాల రాంబాబు, మంతిన ముసలయ్య, శివరాత్రి శ్రీను, కార్యదర్శులుగా జగ్గందొర సింహాచలం, సెరిశెట్టి శ్రీదేవి, బంగారు బండి చలపతిరావు, నీలం రామాంజనేయులు, ద్వారపురెడ్డి గంగ, అదారి గణపతి, సంయుక్త కార్యదర్శులుగా పిండి కృష్ణ, త్రివుదుల లోవరాజు, బేత అచ్చుత, మర్రి రాజేశ్వరి, సుందవరపు జ్యోతి, బంగారంబండి రాజేంద్రప్రసాద్, గోదావరి షణ్ముఖ, శబ్బంగి శేఖర్, పల్లి వెంకటరమణ, బొడ్డేటి గంగరాజు, చక్రాని ధర్మరాజు, బోదపాటి నాగేశ్వరరావు, పులుసు వీరయ్య నియమితులయ్యారు.

క్రిస్టియన్ మైనార్టీ సెల్ కమిటీ

క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా కమిటీ అధ్యక్షుడిగా మొస్యా విజయ్‌కుమార్ (అరకు)ఉపాధ్యక్షుడుగా వంతాల తిమోతి (పాడేరు).ప్రధాన కార్యదర్శులుగా ఎల్.బి. ఇందుమతి, బీరా పైడిరాజు,కార్యదర్శి వసుపరి తిమోతి,కుర్జి మల్లేశ్వరరావు,బురిడి ప్రసాద్,పేటేలి సుక్ర,దొనురు డానియేల్,సంయుక్త కార్యదర్శులుగా గెమ్మెలి డేవిడ్‌రాజు,మర్రి వసంత కుమార్,వండలం బాలరామమూర్తి,కొత్తూరు దేముడు,కొప్పు సత్యనారాయణ,అంటిపత్రి తిరుపతిరావు,పాంగి యేసుబాబు,మాదెల ప్రవీణ్,పూజారి మేరిలు నియమితులయ్యారు.

కల్చరల్ విభాగం.

సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షుడిగా గంపరాయి దిలీప్‌కుమార్(అరకు),ఉపాధ్యక్షుడిగా వంతాల చంటిబాబు(పాడేరు)ప్రధాన కార్యదర్శులుగా మువ్వల ఆనంద్,కూడా చిన్నయ్య,కొండకించంగి కోటిబాబు,కార్యదర్శులుగా కొర్రా బాబి, జవ్వాది సత్యనారాయణ,శరభ గిరి,మోరి జాన్‌రాజ్,సీదరి లక్ష్మీనాయుడు,సంయుక్త కార్యదర్శి సాబోయి రామ్మూర్తి,గొల్లురి నాగేశ్వరావు,అరిమెల సత్తిబాబు,బానంగి మత్స్యకొండలరావు,వేమల గోపి,వంతాల కొండలరావు,వంతాల జోషఫ్,సాగర బాలకృష్ణ,కిల్లో సాంబన్న,శెట్టి ప్రవీణ్‌కుమార్ నియమితులయ్యారు.

ఐటీ విభాగం..

ఐటీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా చింతపల్లి దుర్గా రఘునాథ్(రంపచోడవరం),ఉపాధ్యక్షుడిగా రౌతు వికాష్,ప్రధాన కార్యదర్శి నందారపు విశ్వనాథ్, కార్యదర్శులుగా డోకులూరి రత్నరాజ్.హనిఫ్, సంయుక్త కార్యదర్శులుగా రాపాక సుబ్రహ్మణ్యం, కె.వెంకట్, తుంగల లక్ష్మి, జెర్రి సింహాచలాన్ని నియమించారు.

మహిళా విభాగం

మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా కపరాపు రుతు(రంపచోడవరం),ఉపాధ్యక్షురాలిగా కార్తీకో అరుణకుమారి(అరకు),పులిమెట్ల రమణకుమారి(పాడేరు).ప్రధాన కార్యదర్శులుగా గడ్డి నాగమణి,మినుముల సరస్వతి,కరమ చిట్టమ్మ,బర్లు పార్వతమ్మ,కార్యదర్శులుగా మత్స్యరాస విజయ కుమారి,బోయిన కుమారి,వోంగురు పోసమ్మ,జి.నాగలక్ష్మి,చిచ్చాడి మంజుల,తాంగుల సాయి ప్రవీణ,పెటెలి సుస్మిత,సంయుక్త కార్యదర్శులుగా రుత్తల లక్ష్మి,కూడా పెద్దమ్మి,కాయం రాజేశ్వరి, దాసరి ధనలక్ష్మి,గల్లోంగి లక్ష్మికొండమ్మ, కుంచే లక్ష్మి, బొందిరెడ్డి రత్నం, కాపరాపు నాగరత్నం, కొమ్ముజు దేముడమ్మ, బచ్చల కన్నాయమ్మ, లకే సూర్యకాంతం, వందకియ ద్రౌపతి, బెటికెలి పుష్పలత, దనసాని సత్యవతిని నియమించారు.

మైనార్టీ విభాగం

మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎస్.కె.నాగూర్ బాబు(పాడేరు),ఉపాధ్యక్షుడిగా షేక్ హసిన్, ఎండీ ఇక్బాల్, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.కే.దిరియా, మహ్మద్ సులేమాన్, సయ్యద్ నజిరిన్,షాజహాన్, ఖాజవల్లి, కార్యదర్శులుగా ఎస్కే అమీర్, ఎస్.కే.నాగూర్. అబ్దుల్ మహ్మద్ అబ్దుల్ మజీద్, మహమ్మద్, మహదీర్, ఎస్కే మదీనా, సుభాన్, బషీర్, ఎస్కే,రహీం, షాన్‌బై, ఎస్‌కె.రాహుల్,హుస్సేన్ బేబీ, ఖాదర్, షేక్ రహమతుల్లా, సయ్యద్ మొహిద్దీన్, సయ్యద్ అనిఫా,హసినా భేగం, షేక్ పీర్‌సాహెబ్, ఎండీ గౌస్, తంబి, ఎండి మునాఫ్, ఎస్కే బాబ్జి.ఇబ్రహీంను నియమించారు.

జిల్లా పంచాయతీరాజ్ విభాగం : పంచాయతీరాజ్ జిల్లా విభాగం అధ్యక్షుడిగా గబ్బాడ చిట్టిబాబు, ఉపాధ్యక్షుడిగా చటారి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శులుగా కూడా కల్యాణం, మజ్జి గోపాలరావు, కంకిపాటి రామారావు, కార్యదర్శులుగా ముర్ల కమలమ్మ, సాగెన శ్రీరాములు, సుమర్ల సూరిబాబు, గెమ్మెలి నూకరాజు, రేగం కృష్ణారావు, సంయుక్త కార్యదర్శులుగా గొల్లూరి నీలకంఠం,లసంగి మల్లన్న, భుక్తి చిన్నబ్బాయి.సురబంగి రామకృష్ణ, రావుల నూకరాజు, జె తిరుపతి రావు, మజ్జి హరి, చిక్కుడు మల్లేశ్వరరావు, కొర్రా కనకరాజు, గుమ్మా నాగేశ్వరరావును నియమించింది.



జిల్లా రైతు విభాగం

రైతు విభాగం జిల్లా అధ్యక్షుడిగా దేశగిరి మాటి పుష్కరరావు (పాడేరు),ఉపాధ్యక్షులుగా ముత్యంగి విశ్వేశ్వరరావు(హుకుంపేట), కొలిశెట్టి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.లక్ష్మయ్య, బి.బొంజుబాబు ,కొంటా సూర్యనారాయణ, తుమ్మల వెంకటరావు. బి,చంద్రరావు, కార్యదర్శులుగా ఆర్.ముసిలినాయుడు,కొర్రా జగన్,కుంతూరు బొంజుబాబు, జి.కృష్ణమోహన్, గుమ్మా శ్యాంసుందరరావు,అడపా లక్ష్మీనారాయణ,ఎన్.కొండలరావు,సంయుక్త కార్యదర్శులుగా కొర్రా సూర్యప్రసాద్,గడుగు లక్ష్మయ్యదొర,సాలబం లక్ష్మీ నాయుడు, గెమ్మెలి సింహాచలనాయుడు, సోమెలి లక్ష్మణరావు, గెమ్మెలి నూకరాజు,పాంగి కోటేశ్వరరావు, వంతాల సాదురామ్, శెట్టి ఆనంద్, జే.విశ్వనాథం, టి.సాయిబాబు, కె.బుజ్జి.బి.కాటస్వామి,ఇంటి పూర్ణయ్యను నియమించారు.

ఎస్సీ విభాగం

ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా మండ చంద్రశేఖర్‌ప్రసాద్ (అరకు).ఉపాధ్యక్షులుగా సంపతి యోహాన్, డి.లక్ష్మీసరస్వతి,ప్రధాన కార్యదర్శులుగా పి.మహేష్,ఎం.కాంతారావు,ఎం.వెంగళరావు,వి.రాజ్‌కుమార్,చిన్నాడ నూకరాజు,కార్యదర్శులుగా ఎం.గోపి,ఎస్,సురేష్,కె.ప్రతాప్.కె.బుజ్జి,చిన్నాడ అప్పారావు,చిన్నాడ జయలక్ష్మి,సంయుక్త కార్యదర్శులుగా జే.సింహాచలం.ఏ.పెంటయ్య, ఎం.రాజారావు, ఎం.ప్రసాద్, జీవా, వై.ప్రసాద్,మేరి,ఎం.యేసు, వి.ఎల్లాజీని నియమించారు.

జిల్లా ఎస్టీ విభాగం..

ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా బెబ్బులి లక్ష్మణ్ (పాడేరు), ఉపాధ్యక్షుడిగా కాతారి సురేష్‌కుమార్, బాలోజి గడ్డిబాబు, ప్రధాన కార్యదర్శులుగా పాంగి గణబాబు, పెదకాపు అర్జున్, శెట్టి అప్పాలు, ఐ.రమణయ్యదొర, చోడి బుల్లబ్బాయిదొర, కార్యదర్శులుగా కిముడు గణపతి, కుంతూరు నరసింహమూర్తి, గౌర గంగరాజు, కె.తవిటినాయుడు, సమర్ధి గులాబీ, ఎస్.వెంకటరెడ్డి, టి.ప్రసాద్, సంయుక్త కార్యదర్శులుగా మాదల కుమారి, డి.ఉమాకల్యాణ్, డి.బొజ్జన్నదొర, ఎస్.లింగన్నపడాల్, డి.సన్యాసిరావు, జన్ని అప్పారావు, ఎస్.వరలక్ష్మి, వంతాల అప్పారావు, పాంగి సింహాచలం, దూసురు వెంకట్, కె.జయరాజ్, వీరరాఘవరెడ్డి, ఈ.అర్జున్, పండా నాగన్న, కొర్రా జయరాజ్ నియమితులయ్యారు.

విద్యార్థి విభాగం..

విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడిగా పిర్ల శ్రీనివాస్ (రంపచోడవరం).ఉపాధ్యక్షులుగా కొమ్మ పద్మనాభం(అరకు), కొట్టిక రామారావు(పాడేరు), ఉపాధ్యక్షులుగా జి.భూషణ్, ఎం.వెంకట్, జి.గంగాధర్, కె.రాంబాబు, జి.సర్విన్, కార్యదర్శులుగా ఎం.ప్రవీణ్‌కుమార్, శెట్టి శ్రావణ్, ఎం.వినయ్ కుమార్, జి.దొరబాబు, బి.శ్రీధర్, జల్లి ప్రవీణ్‌కుమార్, కె.సూర్యప్రకాష్, సంయుక్త కార్యదర్శులుగా పి.వెంకట్, ఎం.మోహన్‌బాబు, కె.సాధు, జి.అర్జున్, జి.సాయికిరణ్‌తేజ, మోరి అనిల్, ఎస్.శివాజీ, ఎ.సాయిరామ్, చింతలపాటి విజయ్, ఎస్.ప్రవీణ్‌కుమార్, టి.వాసు, కొర్రా దుర్గాప్రసాద్, కిముడు దామోదర్, జి.అప్పలరాజు, గిడ్డి వెంకట రామనారాయణ్ నియమితులయ్యారు.

వాణిజ్య విభాగం..

వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఒంటుబు శామ్యూల్ (గూడ), ఉపాధ్యక్షుడిగా డీపీ రాంబాబు(పాడేరు), ప్రధాన కార్యదర్శులుగా బి.నాగరాజు, డి.శ్రీను, ఎల్.సుబ్రహ్మణ్యం, కార్యదర్శులుగా ఎస్.కె.నజార్‌వల్లీ, కె.వెంకటరావు, కె.చిన్నబ్బాయి, ఎస్.బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శులుగా టి.ఈశ్వరరావు, ఎస్కే సత్తార్, కె.పెద్దబ్బాయి, టి.శివబాబు, టి.మహేష్, ఎం.బాలరాజు, జే.ప్రవీణ్‌కుమార్, జి.చిన్నేశ్వరరావు, జి.శివాజీలను నియమించింది.

యువజన విభాగం

యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఎల్‌బీ కిరణ్‌కుమార్.ఉపాధ్యక్షులుగా చంటిబాబు, ఎం.చక్రి, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.సోమన్నదొర, కె.విజయేంద్రప్రసాద్, జి.నాగభూషణ్, అనిల్, జి.సత్యప్రసాద్, కార్యదర్శులుగా జి.మత్స్యరాజు, కొట్టగుల్లి సన్యాసినాయుడు, జి.అజయ్‌కుమార్, సి.ఉదయ్‌కుమార్. బి.వీరబాబు, ఐ.ప్రేమ్‌కుమార్, సంయుక్త కార్యదర్శులుగా కె.సతీష్, కె.రాజుబాబు, ఎల్.అబ్బాయిదొర, ఎస్.కొండబాబు, వి.చంటిబాబు, జి.చిరంజీవి. జె అర్జున్.జి.కృష్ణారావు, వి.రాజు, ఎ.మోహన్, నాగులపల్లి కుసరాజు, దొరబాబు, శంకర్, కె.దీపక్, టి.శశి నియమితులయ్యారు.

వైఎస్సార్ సేవాదళ్

వైఎస్సార్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా బొండ అప్పలరాజు(అరకు),ఉపాధ్యక్షులుగా జి.అచ్చిరాజు, ఎస్.ప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా కె.నానిబాబు, కె.అప్పలకొండ, ఓ.సుబ్బారావు, సీ.నాగబాబు, టి.రాజు,కార్యదర్శులుగా ఎల్.లోవరాజు, కూడా చిన్నారావు.జె.శ్రీను,డి.చిన్నా, పి.నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వి.రాజారావు,అప్పన్న, కిముడు రాంబాబు, వి.నాగేశ్వరరావు, వి.అప్పలరాజు,సత్యనారాయణ.పూజారి సుబ్బారావు, పి.అశోక్‌కుమార్, కొర్రా రవీంద్ర, ఎస్.జయరామ్‌కుమార్, వి.ఎం.కన్నబాబు, వి.రాజా, డి.నూకరాజు, టి.ప్రకాష్,రామకృష్ణలను నియమించింది.

వైఎస్సార్ టీయూసీ

వైఎస్సార్ టీయూసీ విభాగం జిల్లా అధ్యక్షుడిగా కె.కోటేశ్వరరావు(రంపచోడవరం), ఉపాధ్యక్షుడిగా ఎం.శ్రీను, ప్రధాన కార్యదర్శులుగా పి.శ్రీనివాసరావు, కార్యదర్శులుగా పి.బాలకృష్ణ, ఎస్,చిటుకులయ్య, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.శ్రీను, కె.రాజు, సత్తిబాబు, ఆర్,శ్రీను, ఉల్లూరి సైబాబులును నియమించింది.

నేత్రపర్వం.. వసంతోత్సవం



ప్రత్యేక అలంకరణలో ఉత్సవ మూర్తులు

సింహాచలం: సింహగిరి వర్ణశోభితమైంది. శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా ఆరో రోజు మంగళవారం చూర్ణోత్సవం, వసంతోత్సవం, చక్రస్నానాలను వైభవంగా జరిపించారు. ఉదయం 6.30 గంటలకు కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. ముందుగా స్వామి వారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను, చక్రపెరుమాళ్లు, ఆళ్వారులను కల్యాణ మండపంలో అధిష్ఠింపజేసి, విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. పసుపుకొమ్ములను దంచి కొట్నాలు సేవ జరిపించారు. వసంతాలను ఉత్సవమూర్తుల వద్ద ఉంచి పూజలు చేశారు. అనంతరం అర్చకులు ఆలయ బేడా ప్రదక్షిణ చేసి, అంతరాలయంలో ఉన్న స్వామివారి మూల విరాట్‌కి, ఆలయంలో కొలువుదీరిన దేవతా మూర్తులకు ఆ వసంతాలను సమర్పించారు. అక్కడి నుంచి వసంతాలను మళ్లీ కల్యాణ మండపానికి ప్రదక్షిణగా తీసుకొచ్చి ఉత్సవ మూర్తులకు సమర్పించారు.

గంగధార వద్ద చక్రస్నానం

ఉత్సవమూర్తులను ఒక పల్లకీలో, చక్రపెరుమాళ్లు, ఆళ్వారులను మరో పల్లకీలో గంగధార వద్దకు తిరువీధిగా తీసుకెళ్లారు. అక్కడ గంగధార, పంచామృతాలతో పంచ కలశ స్నపనం నిర్వహించారు. చక్రస్నానాన్ని ఘనంగా నిర్వహించారు. చక్రపెరుమాళ్లను గంగధార నీటి ప్రవాహం వద్ద ఉంచి ఆ నీటిని భక్తులపై పడేలా చేశారు. అధిక సంఖ్యలో భక్తులు స్నానమాచరించారు. తదుపరి ఉత్సవమూర్తుల తిరువీధి నిర్వహించారు.

మూడు తాటాకిళ్లు దగ్ధం- రూ. 5లక్షల ఆస్తి నష్టం



అగ్ని ప్రమాద బాధితులకు బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేస్తున్న రెవెన్యూ సిబ్బంది



అగ్ని ప్రమాద బాధితులను పరామర్శిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, నాయికులు

గంగవరం : ఎండపల్లి గ్రామంలో సోమవారం అర్ధరాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో మూడు తాటాకిల్లు దగ్ధమై సుమారు రూ.4లక్షల మేర ఆస్తినష్టం సంభవించి మూడు గిరిజన కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. సోమవారం రాత్రి జరిగిన ఈ అగ్ని ప్రమాదంలో చవలం సత్తిబాబు , చింతోజి ఎర్రమ్మ, చింతోజి సోమాలమ్మలకు చెందిన మూడు తాటాకు ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ప్రమాదంలో బాధిత కుటుంబాలు సర్వం కోల్పోయారు. సకాలంలో గ్రామస్తులు సహకారంతో మంటలను అదుపు చేయడంతో భారీ ప్రమాదం తప్పింది. మంటల వ్యాప్తి చెందకుండా ఆదుపు చేశారు. మూడు గిరిజన కుటుంబాలు కట్టుబట్టలతో మిగిలారు. సర్వం కోల్పోయి కట్టు బట్టలతో మిగిలామని తమ కుటుంబాలను ఆదుకోవాలని అగ్ని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు ప్రమాదాన్ని గమనించి బాధితులను, గ్రామస్తులను అప్రమత్తం చేయడంతో ప్రాణ నష్టం తప్పింది. తహసీల్దార్ సత్య సులోచన ఆదేశాల మేరకు మండల ఆర్ఐ ఫయాజ్‌భాషా, వీఆర్వోలు వెంకటేశ్వర్లుదొర, సత్యనారాయణ (సత్తిబాబు) సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు , నష్టాన్ని అంచన వేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల నష్టం వాటిల్లినట్లు ఆర్ఐ తెలిపారు. బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం, నిత్యవసర వస్తువులను రెవెన్యూ సిబ్బంది బాధితులకు అందజేశారు. అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి. సర్పంచ్ రామలక్ష్మి, సచివాలయ కన్వీనర్ మడకం చంద్రరావు, మాజీ సర్పంచ్ పీరు బాలురెడ్డి తదితరులు బాధితులను పరామర్శించారు.

జగనన్న పాలనలోనే గిరిజనుల అభ్యున్నతి

- సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలి
- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



గ్రామస్తులతో జిల్లా పార్టీ అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, నాయకులు

సాక్షి,పాడేరు: సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో ఐదేళ్ల పాటు గిరిజన సంక్షేమం సాధ్యమైందని, మరోసారి బలపరచి, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని, జిల్లా పార్టీ అధ్యక్షురాలు, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి గిరిజనులను కోరారు. మండలంలోని కుజ్జెలి పంచాయతీ మారుమూల ఎగువ మోదాపుట్టు, ఇసుకలి గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీఎం జగనన్న పాలనలో అమలుచేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని కోరారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి గిరిజనుల పక్షపాతిగా శివారు గ్రామాల అభివృద్ధికీ పెద్దపీట వేశారన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు.ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. స్థానిక గిరిజనులతో థింసా నృత్యం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, జిల్లా వ్యవసాయ మండలి అధ్యక్షురాలు ఎం.సరస్వతి, పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా పార్టీ పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు, సర్పంచ్ గబ్బాడ చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, ఎంపీటీసీ సభ్యులు కుంతూరు నరసింహమూర్తి, సన్యాసిరావు, రామకృష్ణపాత్రుడు, సర్పంచ్‌లు బసవన్నదొర, రాంబాబు, లక్ష్మణరావు, నీలకంఠం, సన్నిబాబు, నాయకులు రాజారావు, దశమూర్తి, కన్నాపాత్రుడు, సూర్యనారాయణ, పాంగి నాగరాజు, బొంజుబాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



వైఎస్సార్‌సీపీ చేరిన వారితో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు

చింతూరు: మండలంలోని తులసిపాక, సిరసనపల్లిలో సీపీఎంకు చెందిన 30 కుటుంబాలు మంగళవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. జెడ్పీటీసీ సభ్యుడు చిచ్చడి మురళి, వైస్ ఎంపీపీ మేడేపల్లి సుధాకర్, పార్టీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డిలు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలు ఎంతో బాగున్నాయని తెలిపారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో పాలన గ్రామస్థాయికే వచ్చిందన్నారు. ఇంటికే పింఛన్లు, అమ్మఒడి, రైతుభరోసా, పోడు భూములకు పట్టాలు వంటి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వైఎస్సార్‌సీపీలో చేరుతున్నామని, రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి, అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి విజయానికి కృషి చేస్తామన్నారు. నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అనంతబాబు నాయకత్వంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేపట్టిన సంక్షేమ పథకాలకు గ్రామాల్లో మంచి స్పందన లభిస్తోందని, వైఎస్సార్‌సీపీతోనే అభివృద్ధి సాధ్యమవడంతో పలువురు పార్టీలో చేరుతున్నారని వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో పాడియం కన్నయ్య, పాడియం దుర్గారావు, లక్ష్మయ్య, రామయ్య, అప్పారావు, శ్రీకాంత్, చిన్నక్క, భద్రమ్మ, వీరయ్య, గంగులు, భీమయ్య తదితరులున్నారు. ఎంపీటీసీ సభ్యుడు సవలం నరేష్, సర్పంచ్‌లు కుంజా తిరుపతిరావు, కారం కన్నారావు, సవలం సత్తిబాబు, ఉప సర్పంచ్ విప్లవ్‌కుమార్, పార్టీ యూత్ అధ్యక్షుడు మడివి రాజు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం- ఒకరి అరెస్టు



పట్టుబడిన మద్యం బాటిళ్లు

పాడేరు : అక్రమంగా మద్యాన్ని తరలిస్తున్న ఒకరిని అరెస్టు చేసినట్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ వి.వి.వి.ఎస్.శేఖర్‌బాబు మంగళవారం విలేకరులకు తెలిపారు. జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం పాడేరు- పెదబయలు మార్గంలోని చుట్టుమెట్ట జంక్షన్ వద్ద తనిఖీలు చేస్తుండగా అక్రమంగా పది బీరు బాటిళ్ల తరలిస్తున్న ఓ వ్యక్తిని అదుపులో తీసుకున్నట్టు చెప్పారు. ఈ మేరకు ఆ వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు.

కనులపండువగా అమ్మవారి జాతర



శ్రీమరిడిమహాలక్ష్మి అమ్మవారు



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

నర్సీపట్నం : పట్టణ వాసులు శ్రీమరిడిమహాలక్ష్మి వారి పండగను మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి మూడేళ్లకోసారి ప్రజలు పండగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది కూడా పండగను ప్రజలు జరుపుకొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వేకువ జాము నుండి ఆలయం వద్ద బారులు తీరారు. ఎంతో భక్తిశ్రద్ధలతో మహిళలు కలసాలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించారు. రెల్లివీధి నుండి ప్రారంభమైన అమ్మవారి జాతర పోలీసు స్టేషన్, అబిద్‌సెంటర్ మీదగా అమ్మవారి ఆలయానికి చేరుకుంది. అమ్మవారి జాతరలో డప్పు వాయిద్యాలు, నేల డాన్స్‌లు, చిడతల కోలాటం, శక్తి వేషాలు, శ్రీకృష్ణుడు వేషధారణ విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్ద ఎత్తున బాణాసంచాల కాల్చారు. అమ్మవారి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



చిన్నారుల కోలాటం

విశాఖ నుంచి ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం : ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ నుంచి చెన్నై, హతియాలకు వేసవి ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి ప్రకటనలో తెలిపారు.

విశాఖ-చెన్నై ఎగ్మోర్-విశాఖ

విశాఖపట్నం-చెన్నై ఎగ్మోర్ (08557) సమ్మర్ స్పెషల్ ప్రతి శనివారం రాత్రి 7 గంటలకు విశాఖపట్నంలో బయల్దేరి మరుసటిరోజు ఉదయం 8.45 గంటలకు చెన్నై ఎగ్మోర్ చేరుకుంటుంది. ఈ రైలు జూన్ 29వ తేదీ వరకు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో చెన్నై ఎగ్మోర్- విశాఖపట్నం(08588) రైలు ప్రతి ఆదివారం ఉదయం 10.30 గంటలకు ఎగ్మోర్‌లో బయల్దేరి అదే రోజు రాత్రి 10.35 గంటలకు విశాఖ చేరుకుంటుంది. జూన్ 30వ తేదీ వరకు నడుస్తుంది.

విశాఖపట్నం-హతియా(08555) స్పెషల్ ప్రతి ఆదివారం రాత్రి 11.50 గంటలకు విశాఖలో బయల్దేరి మరుసటిరోజు మధ్యాహ్నం 2.35 గంటలకు హతియా చేరుకుంటుంది. జూన్ 30వ తేదీ వరకు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో హతియా-విశాఖ (08556) స్పెషల్ ప్రతి సోమవారం సాయంత్రం 4గంటలకు హతియాలో బయల్దేరి మరుసటిరోజు ఉదయం 9.50 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

క్లుప్తంగా

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



వేడుకలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు

గంగవరం : సూరంపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవానికి హెచ్‌ఎం ఎం.ఎస్.సాయిబాబా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మంగళవారం పాఠశాల ఆవరణలో వార్షికోత్సవం సందర్భంగా హెచ్‌ఎం సాయిబాబా, సహ ఉపాధ్యాయులు నాగమణి గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులచే కేక్ కట్ చేయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలు, నాణ్యమైన విద్య, అందిస్తున్న సేవలను విద్యార్థుల తల్లిదండ్రులకు హెచ్‌ఎం సాయిబాబా వివరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని, తరచూ పాఠశాలలకు పంపాలన్నారు. వేసవి సందర్భంగా చిన్నారులు బయట తిరగకుండా తల్లిదండ్రులు తగిన శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



యోగాసనాలు వేస్తున్న దృశ్యం

ముంచంగిపుట్టు: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతోందని యోగా ట్రైనర్ ఎం.వి.ప్రకాష్ చెప్పారు. మండల కేంద్రంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల యోగా తరగతులు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ ఎం.వి.ప్రకాష్ మాట్లాడుతూ ఒత్తిడితో ఆరోగ్యం దెబ్బతింటుందని, యోగాతో ఒత్తిడిని అధిగమించవచ్చన్నారు. సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందన్నారు. దినచర్యలో భాగంగా యోగా చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం



అగ్ని ప్రమాద బాధితులకు సాయమందిస్తున్న గ్రామ సచివాలయ సిబ్బంది

గంగవరం : ఎండపల్లి అగ్నిప్రమాద బాధిత కుటుంబాలకు మెర్సీ ఆన్ ద పూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం, చీరలు, టీ షర్ట్‌లు, నిత్యావసర వస్తువులు, చెప్పులు, పిల్లలకు దుస్తులను గ్రామ సచివాలయ ఉద్యానవన సహాయకులు రాజు, అనిల్ మంగళవారం అందజేశారు. ఇప్పటి వరకు అడ్డతీగల, వై.రామవరం, గంగవరం మండలాల్లో తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని వారు చెప్పారు.

ముమ్మరంగా స్ప్రేయింగ్ పనులు



అండిభలో పిచికారి చేస్తున్న వైద్యా సిబ్బంది

హుకుంపేట: మండలంలోని భీమవరం, అండిభ పంచాయతీల్లో నక్కగొయ్యి, బంగారు బుడ్డి, సూకురు పంచాయతీ కేంద్రాల్లో మంగళవారం మలేరియా మందు పిచికారీ చేయిస్తున్నట్టు హుకుంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విస్తరణ అధికారి కోడా మహేష్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు, మలేరియ తదితర వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తగా గ్రామల్లో ఇళ్ల బయట,లోపల, పశువుల శాలల్లో, నీరు నిల్వ ఉన్న చోట్ల పిచికారీ చేయిస్తున్నట్టు చెప్పారు. సిబ్బంది భాస్కరరావు తదితరులున్నారు.

అడుగులపుట్టు.. ప్రగతిలో మరో మెట్టు



- అన్ని గ్రామాలకు రోడ్డు సదుపాయం
- ఆర్‌బీకేలు, వెల్‌నెస్ సెంటర్లు.
- చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం నిర్మాణం
- చెంతకే ప్రభుత్వ సేవలు
- ఆనందంలో గిరిజనులు



చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం



అడుగులపుట్టులో వెల్‌నెస్ సెంటర్ భవనం

పెదబయలు: గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి దూరంగా ఉన్న అడుగులపుట్టు పంచాయతీ నేడు జగనన్న పాలనలో అభివృద్ధిలో పరుగులు పెడుతోంది.అప్పట్లో పంచాయతీలోని గ్రామాలకు వెళ్లాలంటే మట్టి రోడ్డుతో అవస్థలు పడిన ప్రజలు.. నేడు గ్రామాలకు తారురోడ్ల నిర్మాణంతో ప్రజలకు రవాణా సదుపాయాలు మెరుగుపడ్డాయి .అడుగులపుట్టు గ్రామ పచివాలయం పరిధిలో లక్ష్మీపేట పంచాయతీ కలిపి ఉంది. అడుగులపుట్టులో 13 గ్రామాలు, లక్ష్మీపేటలో 14 గ్రామాలు ఉన్నాయి. రెండు పంచాయతీల్లో జనాభా- 5,175 మంది, ఓటర్లు- 3652 మంది ఉన్నారు. పంచాయతీ కేంద్రంలో అన్ని ప్రభుత్వ సేవలు గ్రామ సచివాలయాల్లో అందుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పారదర్శకంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు చేరవేస్తున్న సంక్షేమ సారధి జగనన్నకు జేజేలు పలుకుతున్నారు.

పంచాయతీలో అభివృద్ధి పనులు

- వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత సంపంగిపుట్టు నుంచి సీకరిపుట్టు వరకు తారురోడ్డు
- అడుగులపుట్టు పంచాయతీ కేంద్రంలో హెల్త్ వెల్‌నెస్ సెంటర్, రైతు భరోసా కేంద్రం, చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం, హాట్ బజార్ భవనం నిర్మాణాలు జరిగాయి.
- ప్రాథమిక పాఠశాలకు నాడు-నేడు ద్వారా అభివృద్ధి పనులు, సకల సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయి.
- పంచాయతీలో కోట్లాది రూపాయలతో వివిధ ప్రభుత్వ శాఖల భవనాలు
- అడుగులపుట్టు గ్రామ సచివాలయం పరిధిలో డీబీటీ ద్వారా రూ.17,02,85,452 కోట్లు లబ్ధిదారులు బ్యాంకు ఖాతాల్లో నేరుగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం జమ చేసింది. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, తాగునీటి ట్యాంకులు, డ్రైనేజీల నిర్మాణంతో పాటుగా సెల్ సదుపాయం కల్పించడం జరిగింది. అన్ని గ్రామాలకు సెల్ సేవలు అందించే లక్ష్యంగా సంపంగిపుట్టు, లకేయిపుట్టు గ్రామాల్లో జియో సెల్ టవర్ల నిర్మాణాలతో సెల్ సేవలు అందుబాటులో వచ్చాయి.అడుగులపుట్టులో బీఎస్ఎన్ఎల్ టవర్ ప్రగతిలో ఉంది.
- అడుగులపుట్టు గ్రామ పంచాయతీ పరిధిలోని సంపంగిపుట్టు నుంచి సీకరిపుట్టు వరకు 2 కిలోమీటర్ల తారురోడ్డు, వడ్డేపుట్టు నుంచి సిందిపుట్టు వరకు, అల్లంపుట్టు నుంచి లకేయిపుట్టు వరకు మెటల్ రోడ్డు నిర్మాణం జరిగింది. అన్ని గ్రామాలకు రోడ్ల సదుపాయాన్ని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కల్పించింది.



అడుగులపుట్టులో రైతు భరోసా కేంద్రం



అడుగులపుట్టులో రూపురేఖలు మారిన ప్రాథమిక పాఠశాల

అడుగులపుట్టు పంచాయతీలో సంక్షేమ పథకాల లబ్ధి వివరాలు

పథకాలు	లబ్ధిదారులు	జమ అయిన నగదు
అమ్మఒడి	584	రూ.2,60,04,278
జగనన్న విద్యాదీవేన	257	రూ.47,56,779
జగనన్న వసతిదీవెన	112	రూ.14,38,240
వైఎస్సార్ రైతు భరోసా	1,165	రూ.4,73,67,050
వైఎస్సార్ పంట రుణాలు	45	రూ.1,07,730
వైఎస్సార్ పింఛన్	670	రూ.6,42,96,500
వైఎస్సార్ చేయూత	272	రూ.1,12,31,250
వైఎస్సార్ ఆసరా	579	రూ.83,83,879
వైఎస్సార్ సున్నా వడ్డీ	793	రూ.2,53,311
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	83	రూ.17,54,966
ఆరోగ్య ఆసరా	55	రూ.2,80,975
వైఎస్సార్ బీమా	15	రూ.21,40,000
వాహన మిత్ర	19	రూ.6,10,000
జగనన్న చేదోడు	19	రూ.4,00,000
కోవిడ్ ప్రత్యేక సహాయం	1,137	రూ.11,37,000



సంపంగిపుట్టులో సెల్ టవర్

ఊహించని అభివృద్ధి



గత టీడీపీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో కనీస సదుపాయాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. గ్రామ పంచాయతీ భవనం ఒక్కటే ఉండేది. మౌలిక సదుపాయాలు లేక గిరిజనులు నానా అవస్థలు పడేవారు. నేడు జగనన్న పాలనలో అడుగులపుట్టు గ్రామ సచివాలయం భవనం. రైతు భరోసా కేంద్రం. వెల్‌నెస్ సెంటర్, చెత్త నుంచి సంపద కేంద్రం, హాట్ బజార్ భవనం భవనాలు పంచాయతీ కేంద్రంలోనే నిర్మాణం జరిగింది. అభివృద్ధికి బాటలు పడ్డాయి. గ్రామాలకు సిసి రోడ్డు, డ్రైనేజీల నిర్మాణం జరిగింది. గతంలో ఏ ప్రభుత్వంలో ఇంతా అభివృద్ధి చూడలేదు. ఊహించని అభివృద్ధి జరిగింది.

– పోయిభ కృష్ణారావు, మాజీ ఎంపీటీసీ, అడుగులపుట్టు

జగనన్న పాలన దేశానికే ఆదర్శం

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కనీస అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు జరగలేదు. నేడు జగనన్న పాలలో పారదర్శకంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి. అవినీతికి తావులేకుండా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో పథకాల సొమ్ము జమ చేయడం హర్షణీయం. రేషన్ బియ్యం, పెన్షన్లు ఇంటి వద్దకే అందించడంతో పాటుగా అన్ని పౌర సేవలు గ్రామ సచివాలయాల్లో అందించడం చరిత్ర. ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం గర్వకారణం. ఇలాంటి సంక్షేమ పాలన దేశంలో ఏ ప్రభుత్వం అందించలేదు. నేడు ప్రతి గిరిజన పల్లె అభివృద్ధి పథంలో పరుగులు తీస్తోంది. ఐదేళ్లుగా సుపరిపాలన అందిస్తున్న జగనన్న ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది.

– కొర్రా వరహాలక్ష్మి, సర్పంచ్, అడుగులపుట్టు పంచాయతీ

ఘనంగా గంగాలమ్మ జాతర



అమ్మవారి ఘటాలు, పూజాద్రవ్యాలను భక్తులకు అందజేస్తున్న పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకుడు వెంకటరామయ్య

అడ్డతీగల: పవనగిరి క్షేత్రంలో మంగళవారం గంగాలమ్మ జాతర మహోత్సవాన్ని నిర్వహించారు. పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య ఆధ్వర్యంలో తొలుత గంగాలమ్మ అమ్మవారి విగ్రహాన్ని నూతన వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించి సహస్రనామార్చన నిర్వహించారు.పలు గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. అనంతరం గ్రామాల్లో గంగాలమ్మ జాతర నిర్వహించడానికి వీలుగా ఆయా గ్రామాల నుంచి తరలివచ్చిన గిరిజన అర్చకులు, భక్తులకు అమ్మవారి ఘటం, చీర, సారె, పూజాద్రవ్యాలను అర్చకులకు నూతన వస్త్రాలు అందజేశారు. తీర్థ ప్రసాదాలు అందజేసి, అన్నదాన వితరణ గావించారు. ఈ మేరకు మంగళవారం 38 గ్రామాల గిరిజనులకు అమ్మవారి ఘటాలు, పూజా సామగ్రి ఉచితంగా అందజేసినట్టు పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య తెలిపారు. వారం రోజుల పాటు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పౌర్ణమి పర్వదినం సందర్భంగా మన సాదేవి అమ్మవారికి విశేష పూజలు చేశారు. హనుమాన్ విజయోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ హనుమాన్ విగ్రహానికి విశేష పూజలు చేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

చింతపల్లిరరల్: ఎన్నికల నేపథ్యంలో మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని స్థానిక ఎస్‌ఈబీ సీఐ రాజు తెలిపారు.చింతపల్లి పరిధిలో డిసెంబర్ 26 నుంచి ఇప్పటి వరకు 146 కేసులు నమోదు చేసి 55 మందిని అరెస్ట్ చేశామని, వారి వద్ద నుంచి 565 లీటర్ల సారా, 68, 300 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు 141 లీటర్ల మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ ఎవరైనా అక్రమాలకు,సారా తయారీ,మద్యం రవాణా వంటి అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే అట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం



వేలు వసుంధర, తల్లిదండ్రులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

చింతూరు: పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరచి ర్యాంకులు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం సన్మానించారు. డివిజన్ టాపర్‌గా నిలిచిన వేలు వసుంధర, పాఠశాలలో ద్వితీయ స్థానం సాధించిన పండా ఆదిలక్ష్మి, గోదె హర్షిత, చక్కటి మధుప్రియతో పాటు వారి తల్లిదండ్రులను ఈ సందర్భంగా సన్మానించారు. హెచ్‌ఎం బాలకృష్ణ, ఉపాధ్యాయులు నాగరాజు, భద్రయ్య, సుజాత, రత్తయ్య, పెంటమ్మ, సుబ్బయ్య పాల్గొన్నారు.

నేడు కాశీపట్నంలో ఎన్నికల ప్రచారం

అనంతగిరి:మండలంలోని కాశీపట్నం వారపు సంతలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులతో ఎన్నికల ప్రచార ర్యాలీ చేస్తున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి తెలిపారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం, అరకు ఎన్నికల పరిశీలకురాలు శోభ హైమావతి, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర పాల్గొంటారని, ఎంపీటీసీలు, సర్పంచులు, పార్టీ అభిమానులు పాల్గొని, ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

ఆరోగ్య సమస్యలపై నిర్లక్ష్యం తగదు



కించాయిపుట్టులో వైద్య సేవలందిస్తున్న వైద్యాధికారి శిరీష



వెలగలపాలెంలో రోగులకు సేవలందిస్తున్న సిబ్బంది

ముంచంగిపుట్టు: మండలంలో గల కించాయిపుట్టు పంచాయతీ కేంద్రంలో ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది మంగళవారం నిర్వహించారు. కిలగాడ పీహెచ్‌సీ వైద్యాధికారి శిరీష ఆధ్వర్యంలో 87 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కంటి పరీక్షలు సైతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. వైద్యాధికారులు ప్రతాప్, గీతాంజలి, కిలగాడ, లబ్బూరు వైద్య సిబ్బంది ఆశోక్, కిషోర్, ఈశ్వరి, ముక్తమ్మ, మహేశ్వరి, శ్రీను, కృష్ణవేణి, రోహిణి, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని వెలగలపాలెంలో మంగళవారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరంలో 56 మందికి వైద్య సేవలందించారు. 104 డీఈఓ శ్రీనివాస్, ఏఎన్‌ఎం రత్నం, హెల్త్ రమణ, ఆశ వర్కర్లు, పైలెట్ కనకరాజు పాల్గొన్నారు.

పాఠశాలలకు సెలవులు- ఇంటిబాట పట్టిన విద్యార్థులు

రాజవొమ్మంగి: పాఠశాలలకు ప్రభుత్వం వేసవి సెలవుల ప్రకటించడంతో వసతి గృహాలు, గురుకులాలు. ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు మంగళవారం ఇంటిబాట పట్టారు. తమ పిల్లలను ఇంటికి తీసుకెళ్లేందుకు ఆయా పాఠశాలల వద్దకు తల్లిదండ్రులు చేరుకున్నారు. వారిని వెంట పెట్టుకొని బస్సులు, ఆటోలు, మోటారు సైకిళ్లపై ఇంటి ముఖం పట్టారు. తమ పిల్లలకు అవసరమైన సరకులన్నీ కొనుగోలు చేసి ఇంటికి తీసుకొని వెళ్లారు.

దీంతో స్థానికంగా దుకాణాల వద్ద కూడా రద్దీ నెలకొంది. గ్రామాల్లోకి పిల్లలు రావడంతో సందడి నెలకొంది. పాఠశాలలు తిరిగి జూన్ 12ను ప్రారంభం కానున్నాయి.

వైఎస్సార్‌సీపీ గెలుపే అందరి లక్ష్యం



కిటుములలో స్థానికులతో మాట్లాడుతున్న ఎంపీటీసీ సన్యాసిదొర, నాయకులు



లంతంపాడు గ్రామస్తులతో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం



గొయ్యిగుంటలో ప్రచారం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు, నాయకులు

అరకులోయ రూరల్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి మద్దతు ఇవ్వాలని అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం కోరారు. మండలంలోని సిర్గం పంచాయతీ చెందిన దిబ్బవలస, లంతంపాడు గ్రామాల యువకులు అరకు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యలింగం నివాసంలో మంగళవారం కలిశారు. కొద్దిసేపు వారితో మాట్లాడి గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తన(రేగం మత్స్యలింగం)ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల గెలుపుతోనే మన్య ప్రాంతం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సన్యాసిరావు, రాంబాబు, లక్ష్మణ్, శ్రీను, చందు, లచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఎంపీటీసీ సభ్యుడు గబ్బాడి సన్యాసిదొర, మండల పార్టీ అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండం నాయుడు, బొయితిలి సర్పంచ్ మాలన్న తెలిపారు. మండలంలో కోరాపల్లి పంచాయతీలో మగబూరుగు, గన్నమామిడి, గనల్బ, బొడ్డగొంది, పెదజాగేరు, కోరాపల్లి, కిటుముల, తగ్గిమెట్ట గ్రామాల్లో సన్యాసిదొర మంగళవారం విస్తృతంగా ప్రచారం సాగించారు. వంజరి పంచాయతీ గొయ్యిగుంట, మద్రిపాలెం, ముల్లిమెట్ట పలు గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు నుర్మని మత్స్యకొండం నాయుడు పర్యటించారు. సీఎం జగనన్నతోనే మన్య ప్రాంతాభివృద్ధి జరిగిందని, వైఎస్సార్‌సీపీ సంక్షేమ పథకాలతోనే గిరిజనుల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి అరుకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజుని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. సంక్షేమ సారథి, ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షించే సీఎం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ సభ్యులు నానాజీ, చిన్నారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు అంద్రయ్య, రామారావు,బాలయ్యపడాల్, నాయకులు పెంటంరాజు, పెదబాలన్న, బ్రహ్మలింగం, ప్రశాంత్, బాలన్న, పండుదొర, వరహాలు, కొండబాబు, దేవినాయుడు, రాజుబాబు, చిన్నబ్బాయి తదితరలు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలో పెదబరడ పంచాయతీ లోతుగెడ్డ జంక్షన్ వారపు సంతలో ఎంపీపీ కోరాబు అనూషదేవి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంతలో దుకాణదారులతో మాట్లాడుతూ పార్టీలకతీతంగా అనివర్గాలకు సంక్షేమ పథకాల అందించిన ఘనత జగనన్నకే సాధ్యమన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తున్న జగనన్ననే ముఖ్యమంత్రిగా గెలుపించుకుందాం అని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి ఆరుకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. వారితో పాటు మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, వైస్ ఎంపీపీలు శారద, వెంగళరావు, ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు, సర్పంచ్‌లు లోతా పండయ్య, సలీమితీ లక్ష్మయ్య, కోర్ర రమేష్ నాయుడు, కో-ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ, జెసీఎస్ కన్వీనర్ గణబాబు, ఎంపీటీసీ సభ్యులు జయలక్ష్మి, మీనాకుమారి, రూతు, మోహన్‌రావు, నాయకులు కృష్ణ, రవి, పరమేశ్వరరావు, రఘునాథ్, బెన్నిబాబు, సింహాచలం, బాబూరావు, సుధాకర్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



లోతుగెడ్డలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎంపీపీ కోరాబు అనూషదేవి, నాయకులు



డొనూరులో ఎన్నికల ప్రచారంలో నాయకులు

కొయ్యూరు: మండలంలోని డొనూరు, మూలపేట పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ నేతలు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీటీసీ సభ్యుడు బి.అప్పారావు నియోజకవర్గ పార్టీ బూత్ కమిటీ ఇన్‌చార్జి పాట్టిక పోతురాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి అరుకు ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజుని గెలిపించాలని కోరారు. సీఎం జగనన్న పాలన ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, అమలుచేసిన సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ఆర్.గంగాధర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అనకాపల్లి: స్థానిక కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం నగర సంకీర్తన, గోపూజ, అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం తదితర కార్యక్రమాలను జరిపారు. అనంతరం శాంతి హోమం నిర్వహించారు. తిమ్మాపాత్రుడు చక్రవర్తి, శ్రీ వాగ్గేయ వరదాయని బృందం సభ్యులు ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు, ప్రదర్శించిన కోలాటం భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రతిష్ఠ శతజయంతి ఉత్సవ చైర్మన్ కోరకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ గ్రంధి శేషుకుమార్, ఆలయ అధ్యక్షులు బిల్లపాటి కృష్ణకుమార్, కార్యదర్శి కొరుప్రోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు పాల్గొన్నారు.

గ్రామ వలంటీర్ల రాజీనామా

కొయ్యూరు: కొండగోకిరి సచివాలయం పరిధిలో మంగళవారం ఆరుగురు వలంటీర్లు రాజీనామాలు చేశారు. వారు తమ రాజీనామా పత్రాలను వాటిని పంచాయతీ కార్యదర్శికి అందజేశారు. పలువురు గ్రామ వలంటీర్లు మాట్లాడుతూ పేదల కోసం పనిచేస్తున్న తమపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మనస్తాపం చెంది రాజీనామా చేశామన్నారు.